కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ప్రతికాలనీని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, జూలై 7: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి సహకరించడంతో పాటుగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ ఈస్ట్ నూర జ్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కౌన్సిలర్లు కవితాశేఖర్, ఐలయ్య, మంగమ్మ, రవీందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మీర్ ఉస్మాన్ ఆలీ, నాయకులు వెంకట్‌రెడ్డి, అశోక్, శివకుమార్, సామ భీంరెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్

కడ్తాల్, జూలై 7: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై అశ్రద్ధ కనబరుస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యలు ఇష్టానూసారంగా ఫీజులను పెంచడంతో మధ్య తరగతి కుటుంబాలకు పెనుభారంగా మారిందని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన కస్తూర్బాగాంధీ విద్యాలయం పూర్తయి నెలలు గడుస్తున్నా ఎందుకు ప్రారంభించడంలేదని ప్రశ్నించారు. కేజీబీవీని ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, నాయకులు లాయక్‌అలీ, శ్రీనూనాయక్, మహేశ్‌యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్య, వైద్యంలో దోపిడీని అరికట్టాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు
ముగిసిన సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు

ఇబ్రహీంపట్నం, జూలై 7 : రాష్ట్రంలో విద్య, వైద్యరంగంలో కొనసాగుతున్న దోపిడీని అరికట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం వీకే కన్వెన్షన్‌హాల్‌లో జరిగిన సీపీఎం రాష్ట్ర శిక్షణ తరగతులు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను వ్యాపారంగా మార్చటమే కాకుండా పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, పాఠ్య, నోటుపుస్తకాలు పాఠశాలల్లోనే విక్రయిస్తూ ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమలు చేయకుంటే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం....ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ బడా వ్యాపారుల కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బొగ్గు గనులను కూడా ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సింగరేణి బొగ్గు ప్రైవేటీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సామెల్, యాదయ్య, జంగయ్య, పురుషోత్తం, బుగ్గరాములు, జగన్‌తో పాటు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు

హాజరైన నాయకులు, కార్యకర్తలు

రేషన్ బియ్యం పట్టివేత

ఇబ్రహీంపట్నం, జూలై 7 : ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగల్‌పల్లి సమీపంలోని ఓ గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 20క్వింటాళ్ల బియ్యాన్ని ఇబ్రహీంపట్నం పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. భువనగిరికి చెందిన నరేశ్ అనే వ్యాపారి మంగల్‌పల్లి సమీపంలో గోడౌన్‌ను అద్దెకు తీసుకున్నాడు. కొంతకాలంగా ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలతో పాటు జిల్లాకు చెందిన పలు ప్రాంతాల నుంచి సివిల్‌సప్లయ్ బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచాడు. పక్కా సమాచారంతో పోలీసులు, ఎస్‌వోటీ పోలీసుల సంయుక్తంగా దాడులు జరుపగా 20క్వింటాళ్ల బియ్యంతో పాటు ఒక్క వేయింగ్ మిషన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని, వ్యాపారి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఆమనగల్లు ఎస్ఐగా వెంకటేశ్ బాధ్యతల స్వీకరణ

ఆమనగల్లు, జూలై 7: ఆమనగల్లు నూతన ఎస్సైగా నియమితులైన వెంకటేష్ ఆదివారం సాయంత్రం భాధ్యతలు స్వీకరించారు. ఆమనగల్లు ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు ఆర్జీఐఏ పీఎస్‌కు బదీలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆర్జీఐఏ పీఎస్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన వెంకటేష్ ఆమనగల్లుకు బదీలీపై వచ్చారు.

బాధిత కుటుంబానికి స్పీకర్ పరామర్శ

సంగీత భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న స్పీకర్

చేవెళ్లటౌన్, జూలై 7: చేవెళ్ల గ్రామానికి చెందిన వార్త రిపోర్టర్ వెంకటేశ్ సతీమణి సంగీత అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకన్న తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆదివారం వెంకటేశ్ ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలు వేసి నివాళులర్పించి పరామర్శించారు. వారి వెంట చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రకాశ్‌గౌడ్, విజయ్ భాస్కర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వీఆర్‌వో జాయింట్ ఆర్థిక కమిటీ వినతి

షాద్‌నగర్‌టౌన్, జూలై 7: గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ షాద్‌నగర్ వీఆర్‌వో జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిప్రతాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిపాలనతో పాటు ప్రభుత్వ భూములను కాపాడాలన్నా వీఆర్‌వో వ్యవస్థను పునరుద్ధరించాలన్నారు. వీఆర్‌వో వ్యవస్థ లేకపోవడంతో గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లోని భూ సమస్యలు ఏమైనా ఉంటే వీఆర్‌వో, అధికారుల ద్వారా పరిష్కరించేవారమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వీఆర్‌వోలను రెవెన్యూలోకి తీసుకుని రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీఆర్‌వోల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమేశ్, శ్రీహరి, మానయ్య, జగన్, షబ్బీర్, నరహరి, ఆంజనేయులు, బచ్చయ్య, జావేద్, సుధాకర్, రామచంద్రయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేసిన వీఆర్‌వో జాయింట్ ఆర్థిక కమిటీ సభ్యులు

షాద్‌నగర్‌టౌన్ : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆమనగల్లు : సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

షాద్‌నగర్‌టౌన్, జూలై 7: పట్టణంలోని ప్రగతి విద్యాలయం ఉన్నత పాఠశాలలో 2007-08విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల నాగుపల్లి గ్రామ పరిధిలోని ఓ రిసార్ట్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాధాకృష్ణ, నరేందర్, శశికాంత్, రహీమ్, బాల్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి ఎదుగాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అమర్నాథ్, సందీప్, అభిలాష్, రామకృష్ణ, సాయిమేఘ్య, ప్రియాంక, సంధ్య, స్వప్న, శారధ, విజయలక్ష్మి, అనురాధ, నందిని పాల్గొన్నారు.

ఆమనగల్లు : ఆమనగల్లు జడ్పీ బాలుర పాఠశాల పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలోని బాబా, సురేశ్, దశరథం, ప్రవీణ్, రమేశ్, శ్రీను, రాజు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం

కడ్తాల్, జూలై 7: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదినం వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంగళ్‌పల్లి నర్సింహ, రామచంద్రయ్య, మండల నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీశైలం, రాజా, కుమార్, రమేశ్, రేణుకుమార్, నరేశ్, కృష్ణ, అంజి, వేణు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరించాలి

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

కొత్తూరు, జూలై 7: క్రీస్తు బోధనలు ఆచరించాలని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి సూచించారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమా చర్చిని ఆదివారం ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి దర్శించుకొని ప్రార్థనలు చేశారు. ఫాదర్ సైమన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని మతాలకు సముచిత స్థానం దక్కిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మె సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ సర్పంచ్‌లు సత్తయ్య, రమేశ్, అశోక్, నాయకులు కల్యాణ్, నరసింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, బ్యాగరి రాజు పాల్గొన్నారు.

ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

అనుష్క (ఫైల్)

ఇబ్రహీంపట్నంరూరల్, జూలై 7: ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం దండుమైలారం గ్రామానికి చెందిన దామ అనుష్క(14) ఇంట్లో తల్లి తిట్టిందని మనస్తాపానికి గురైన అనుష్క తల్లి పొలం వద్దకు వెళ్లివచ్చే సరికి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్నట్లు తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఇబ్రహీంపట్నం, జూలై 7 : ఇబ్రహీంపట్నంలోని మార్కెట్‌యార్డు షెడ్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఐదుగురిని ఆదివారం ఎస్ ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మార్కెట్‌యార్డులో ఓ వ్యాపారికి చెందిన షెటర్‌లో కొంతకాలంగా పేకాట ఆడుతున్నట్లు ఎస్ ఓటీ పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో ఆదివారం పోలీసులు షెటర్‌పై దాడిచేయగా, అందులో పేకాట ఆడుతున్న ఇబ్రహీంపట్నానికి చెందిన ముత్యాల కృష్ణ, బర్తాకి శంకర్, కర్రె సిద్దప్ప, ఆకుల రాజు, గాజుల గోపాల్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సీఐ ఆంజనేయులు తెలిపారు.

ఆదర్శ పాఠశాల సమస్యలపై నిలదీత

మంచాల, జూలై 7: ఆదర్శ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నా ప్రిన్సిపాల్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్, ఏబీవీపీ నాయకులు తెలిపారు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా విద్యార్థి సంఘాల నాయకులపై దురుసుగా వ్యవహరించడమే కాకుండా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని ఆరుట్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ చక్రవర్తి విద్యార్థుల సమస్యలపై పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్, ఏబీవీపీ నాయకుల దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లగా, పాఠశాలకు వెళ్లి ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు. సమస్యను చెప్పకపోగా తనను ప్రశ్నిస్తారంటూ వెంటనే 100కు కాల్‌చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు నాయకులు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాము, జంగయ్య, శ్రీకాంత్, వెంకటేశ్, ఏబీవీపీ నాయకులు అజయ్, హరీశ్, రమేశ్, దత్తు పాల్గొన్నారు.

మట్టి కుండలోనే బోనం సమర్పించాలి

తుర్కయాంజాల్, జూలై 7: తెలంగాణ కుమ్మర సేవా సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో కుమ్మరుల తొలి బోనాల జాతరను సంఘం నాయకులు ఎగిశెట్టి శశివర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయం నుంచి కట్ట మైసమ్మ ఆలయం వరకు బోనాలతో ర్యాలీ తీశారు. అనంతరం సంఘం నాయకులు శశివర్ధన్ మాట్లాడుతూ కుల వృత్తులను రక్షించడంతో పాటుగా పర్యావరణ పరిరక్షణకు కుమ్మరి కుండలోనే బోనాలను సమర్పించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా పర్యావరణం కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం నాయకులు శ్రావణ్‌కుమార్, వెంకటేశ్, అబ్బయ్య, ఆంజనేయులు, శ్రీశైలం, విజయ్‌కృష్ణ, శ్రీను, బాలకృష్ణ పాల్గొన్నారు.

సారా తయారు చేస్తే కఠిన చర్యలు

కడ్తాల్, జూలై 7: సారా తయారు చేసినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ బద్యానాథ్‌చౌహాన్ అన్నారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఆమనగల్లు, హయత్‌నగర్ ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం పోలీసులు, సీఐ ఆధ్వర్యంలో కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్లు, మాడ్గుల్ మండలాల్లో నాటు సారా తయారీ స్థావరాలపై విస్తృతదాడులు చేశారు. కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామంలో తయారీ స్థావరంపై దాడి నిర్వహించి, 12 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశామని, ఒకరిని అరెస్ట్ చేయగా, మరొకరు పరారైనట్లు ఆయన పేర్కొన్నారు. దాడుల్లో ఎస్ఐ అరుణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్లు నరసింహా, బాబు, ఆమని, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సినీనటి అనుపమ సందడి

శేరిలింగంపల్లి, జూలై 7: ఖాజగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 34వ షోరూం ప్రముఖ తెలుగు చలనచిత్ర నటి అనుపమ పరమేశ్వరన్ ప్రారంభించి సందడి చేసింది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్ సురేశ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండల పరిధిలోని రేఖ్యాతండాలో ఆదివారం మాజీ ఉప సర్పంచ్ సభావట్ కృష్ణనాయక్ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని కృష్ణనాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- కడ్తాల్, జూలై 7

విద్యార్థులు గణితంలో రాణించాలి

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గణితఫోరం అధ్యక్షుడు నర్సింహులు

షాద్‌నగర్‌టౌన్, జూలై 7: విద్యార్థుల్లో గణిత భయాన్ని తొలగించే విధంగా గణిత ఉపాధ్యాయులు కృషి చేయాలని షాద్‌నగర్ గణిత ఫోరం అధ్యక్షుడు ఎర్ర నర్సింహులు తెలిపారు. తెలంగాణ గణితఫోరం ఆధ్వర్యంలో జీహెచ్ఎంలుగా పదోన్నతి పొందిన గణిత ఉపాధ్యాయులు శ్రీశైలం, పాండురంగయ్య, బాబుచంద్, మల్లేశం, గణేశ్‌కుమార్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయులు జీహెచ్ఎంలుగా పదోన్నతి పొందడం సంతోషకరమన్నారు. విద్యార్థులు గణితాన్ని భయంతో కాకుండా ఇష్టంతో నేర్చుకునే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ప్రకాశ్, వరదారెడ్డి, రమామహేశ్వర్, శైలజ, సురేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లకు వసతులు కల్పించండి

సిటీబ్యూరో, జూలై 7 (నమస్తే తెలంగాణ) : డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన లబ్ధిదారులకు కనీస వసతులు కల్పించాలని కోరుతూ 2 బీహెచ్‌కే ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గోల్కొండ చౌరస్తాలోని అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కనీస సౌకర్యాలు లేవని, తాగునీరు, కరెంట్, రహదారులు, లిఫ్టులు లేక ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఉందని అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి లబ్ధిదారుల కష్టాలను తీర్చాలని కోరారు. ఈ సమావేశంలో సభ్యులు లక్ష్మి , హబీబ్, సుల్తానా, మంజుల, సునీత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న 2బీహెచ్‌కే ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసరావు

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కందుకూరు, జూలై 7 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహామాదిగ, అధికార ప్రతినిధి కండరి కర్నాకర్ యాదిగలు కోరారు. 30ఏండ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ..అనాదిగా మాదిగలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, నర్సింహ, పరంజ్యోతి,రవి, కిరణ్, ప్రతాప్,ప్రసన్న, ప్రసాద్, నర్సింహా, రాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.